మా నమ్మకం నువ్వే జగన్

విశాలాంధ్ర-టంగుటూరు : సచివాలయం -1పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఆదివారం బుచ్చిరాజు పాలెంలో జరిగింది. గడపగడపకుతిరిగి జగనన్న ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులు వారికి వివరించి వారి వైపు నుండి వారి అభిప్రాయం సేకరించిన పిదప వారు ఈప్రభుత్వంమీద పూర్తి సానుకూలత వ్యక్తం చేశారు. వారి ఇంటిగోడపై జగనన్న చిత్రంతో కూడిన స్టిక్కర్ అతికించి ఆ గృహ యజమానుల అశీస్సులు కొరిన డైరక్టర్ పుట్టా వెంకట్రావు, సచివాలయ కన్వీనర్స్ బోడ్డు వాసంతి నరసింహరావు చక్క, రాజేశ్వరరావు ఈకార్యక్రమంలో గృహసారధులు రవీంద్ర, పెందూర్తి సాగర్, యస్ ప్రియసిరివెన్నల, శ్రీను, లక్ష్మిరాజ్యం, వాలంటర్స్ కోటయ్య, విజయ్, నరేంద్ర చింటు, చందు, చినచింటు నెహెూమియ, సురేష్, నాని, చిన్నా, సంజయ్, దేవమ్మ, మాలతీ, రమణ నాయకులు పాల్గొనడం జరిగింది.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఘనంగా పునరుత్థాన పండుగ

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు మండలంలో ప్రపంచమంతట ఏసుక్రీస్తు శుక్రవారం శిలువ వేయబడి మరణించి ఆదివారం తెల్లవారుజామున తిరిగి లేచాడని ప్రపంచమంతటా పండుగను జరుపుకుంటారు. అందులో భాగంగా టంగుటూరులోని చర్చిలలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఆయన మరణ పునరుత్థానాన్ని విశ్వాసులు సంగతులు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన ఎరుషలేము సంఘ పెద్ద జి సాంబయ్య ప్రసంగిస్తూ ఏసుప్రభు పునరుత్థానం కనుగొన్నవారు స్త్రీలేనని ముందుగా తెలుసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సంఘ పెద్దలు విశ్వాసులు పాల్గొన్నారు.

కంబాలదిన్నెలో 'ఇదేమి కర్మ రాష్ట్రానికి'

విశాలాంధ్ర-పామూరు : అవినీతి అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో బంగాళాఖాతంలో కలపాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండలంలోని కంబాలదిన్నె గ్రామంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి పై కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధి వివరించారు. మాజీ జెడ్పిటిసి మూరుబోయిన హుస్సేన్ రావు యాదవ్, కస్టర్స్ వన్ ఇన్చార్జి గుంటుపల్లి శ్రీనివాసులు, కస్టర్ టు ఇన్చార్జి అదుసుమల్లి ప్రభాకరు, మండల రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య,మండల దేవరపు మాల్యాద్రి పువ్వాడి వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్), బీసీ సెల్ నాయకులు యర్రగొర్ల రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, ఏలూరు నరసింహారావు, కనిగిరి నియోజకవర్గం మహిళా ఉపాధ్యక్షురాలు ఓరుగంటి సుబ్బమ్మ, మండల మహిళా కార్యదర్శి నల్ల పోతుల జయమ్మ, కోలా కృష్ణమూర్తి, నీలం సురేష్, కొమ్మలపాటి రామయ్య, యాదాలబాబు, రాయవరపు నరసింహం, కందుల జగదీషు, సురగోవిందమ్మ అదుసు మల్లీ జయమ్మ, మల్లెల శీను, సూరా రమేషు, కొండ గోపి పాల్గొన్నారు.

ఆదియ్యను పరామర్శించిన పువ్వాడి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కంబాలదిన్నె గ్రామానికి చెందిన నీటి సంఘం మాజీ అధ్యక్షులు చల్లా అదియ్య కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆదివారం అదియ్యా ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించి త్వరగా కోలుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మోరుబోయిన హుస్సేన్‌రావు, మండల రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి అదుసుమల్లి ప్రభాకర్ చౌదరి, కష్టర్ ఇన్చార్జి గుంటుపల్లి శ్రీనివాసులు, దేవరపు మాల్యాద్రి, పువ్వాడి వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంక్)ఓరుగంటి సుబ్బమ్మ పరామర్శించినారు.

జగనన్న నువ్వే మా నమ్మకం జగనన్నే మా భవిష్యత్తు

విశాలాంధ్ర-పామూరు : జగనన్న నీవే మా నమ్మకం జగనన్న నువ్వే మా భవిష్యత్ మూడో రోజు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని పడమర కట్టు కింద పల్లి పంచాయతీ పరిధిలో నిర్వహించారు. మండల వైసిపి అధ్యక్షులు గంగసాని హుసేన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శనీయమన్నారు. సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ ఇంటింటా జగన్మోహన్‌రెడ్డి బొమ్మను గోడలపై అంటించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు,గట్లా విజయ్ భాస్కర్‌రెడ్డి, చల్లా శివ, చల్లా నారాయణ యాదవ్, మండల సచివాలయాల కన్వీనీయర్ షేక్ ఖాదర్ భాషా పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రలో ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు సంఘీభావంగా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి ఉమ్మడి ప్రకాశం జిల్లా టీడీపీ నేతలతో కలిసి ఆదివారం ఉదయం అనంతపురం జిల్లాలోని సింగనమల నియోజకవర్గంలో 65వ రోజు జరుగుతున్న పాదయాత్రలో పాల్గొని నారా లోకేష్‌ని కలిశారు. ఈ సందర్బంగా గిద్దలూరు నియోజకవర్గంలోని పలు అంశాల పై చర్చించారు.

ఈ పాదయాత్రలో ప్రకాశం జిల్లా టీడీపీ నేతలు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివారావు, కొండేపి శాసన సభ్యులు డోలా బాలవీరాంజనేయ స్వామి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, కనిగిరి టీడీపీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు, చీరాల టీడీపీ ఇంచార్జ్ ఎం.ఎం కొండయ్య, సంతనూతలపాడు టీడీపీ ఇంచార్జ్ బి.ఎన్ విజయ్ కుమార్, కందుకూరు టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

పందెం నీదా..నాదా పై

- ఐపీఎల్ వేళ భారీ మొత్తంలో బెట్టింగులు
- చేతులు మారుతున్న రూ.కోట్ల రూపాయలు
- ఇప్పటికే ఆర్థికంగా చితికిపోయిన అనేకమంది కుటుంబాలు
- విద్యార్థులకు పాకిన ఐపీఎల్ బెట్టింగ్
- చర్యలు తీసుకుంటామంటున్న పోలీసులు

విశాలాంధ్ర-పీసీపల్లి : జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ జోరుగా సాగుతోంది. ఐపీఎల్‌లో పరుగుల వరద పారుతున్నట్లు పందేలు కూడా భారీగానే జరుగుతున్నాయి. రోజుకు లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. టాస్ వేసింది మొదలు మ్యాచ్ ముగిసే వరకు బెట్టింగ్ నడుస్తుంది.

అంతా ఫోన్లలోనే వ్యవహారం

బెట్టింగ్ నిర్వాహకులు పకడ్బందీ వ్యూహంతో ముందుకు పోతున్నారు.ఎక్కడా నేరుగా డబ్బు మార్పిడి లేకుండా జాగ్రత్త పడుతున్నారు. ప్రధాన బుకీల ద్వారా ఏజెంట్లుగా ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు స్థానిక కొరియర్ల ద్వారా బెట్టింగ్ కాసే వ్యక్తుల ఫోన్ నెంబర్లు తీసుకుంటారు. ఆ నంబర్ నుండి మాత్రమే ఫోన్ వెళితే అవతల ఏజెంట్ లిఫ్ట్ చేసి బెట్టింగ్ ఖాయ పరుస్తాడు. బయట వ్యక్తులు ఎవరికన్నా ఫోన్ చేస్తే ఆ నెంబరుకి ఫోన్ లిఫ్ట్ చేయరు. బెట్టింగ్ లో పాల్గొనాలంటే ముందుగా రూ 1 లక్ష ధరావత్తు కొరియర్ కు చెల్లించాలి. ఈ విధంగా సాగే బెట్టింగ్ లో కేవలం కాగితాల మీద అంకెలు మాత్రమే చూపేలా జరుగుతుంది. డబ్బు లావాదేవీలు తరువాత జరుగుతుంటాయి. ఇదంతా కేవలం ఏజెంట్లు, కొరియర్ల మీద ఉన్న నమ్మకంతోనే సాగుతుంది.

ఇటీవల లైవ్ పందేలు

గతంలో పని చేసిన పోలీసు ఉన్నతాధికారులు క్రికెట్ బెట్టింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో క్రికెట్ బుకీలుగా చలామణి అవుతున్న వారిపై ఉక్కుపాదం మోపారు. దీంతో అప్పట్లో క్రికెట్ బెట్టింగ్ కొంత మేర తగ్గింది. ప్రస్తుతం రూటు మారింది. హ్యాండ్ టూ హ్యాండ్ అంటూ బెట్టింగులు జోరుగా సాగుతున్నాయి. వ్యాపార దుకాణాల్లో పని చేసే యువకులు, విద్యార్థులు ఎక్కువమంది బార్లు, లాడ్జీలు కేంద్రాలుగా చేసుకుని పందేలు కాస్తున్నారు. వారిలో ఒక టీం లీడర్ ఉంటారు. లీడర్ బెట్టింగ్ వేసిన వారికి నగదు లావాదేవీలు చేస్తుంటాడు. గెలుపోటములు బ్యాట్స్ మెన్ చేసే పరుగులు, బౌలర్ తీసే వికెట్ల పై ఎక్కువ పందేలు ఉంటాయి. మ్యాచ్ ముగిసిన తర్వాత టీం లీడర్ గా ఉన్న వ్యక్తి లెక్కలు చూసి ఎవరికి రావలసింది వారికి ఇస్తారు. అందుకు అతను ఎంతో కొంత కమీషన్ తీసుకుంటాడు. ఇటీవల ఈ తరహా పందేలు కూడా ఎక్కువ అయ్యాయి. దీనికితోడు ఆన్ లైన్, ఫోన్ల పై నడిపే పందేలు కూడా గుట్టుగా సాగుతున్నాయి. ఐపీఎల్ మ్యాచ్ ఉంటే హెూటళ్లు, బార్లు ఫుల్ అవుతున్నాయి మ్యాచ్ అయిపోయే వరకు అక్కడే మద్యం సేవిస్తూ బెట్టింగులు వేసుకుంటూ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు.

విద్యా సంస్థల వైపు చూపు

బెట్టింగ్ మాఫియా విద్యార్థులను కూడా బెట్టింగ్ ఊబిలోకి లాగుతుంది క్రికెట్ పై మక్కువ ఉన్నవారికి మచ్చిక వేసి వారికి అధిక శాతం డబ్బు ఆశ చూపి పందెం వేయిస్తారు. వారి ద్వారానే విద్యాసంస్థల్లో విద్యార్థులను క్రికెట్ బెట్టింగ్ ఊబిలో కి లాగుతున్నారు. అంతేకాకుండా వడ్డీవ్యాపారులు కూడా విద్యార్థులకు అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తున్నారు. ఆయా కళాశాలల్లో రూ100 నుండి రూ10 వేల వరకు బెట్టింగ్ వేస్తున్నారు. ఆట పూర్తి అయిన వెంటనే ఆన్ లైన్ లో వివరాలు తెలుసుకునేందుకు విద్యార్థులు సెల్ ఫోన్‌లో లేదా కంప్యూటర్ సెంటర్ కు వెళ్లి పరిశీలించుకుంటారు. ఏజెంట్ గా ఉన్న విద్యార్థి ఎవరికి రావాల్సిన డబ్బులు వారికి ఇస్తారు మిగిలిన సొమ్ము నిర్వాహకులు అందజేస్తారు. వారు అతనికి కొంత పర్సంటేజీ మొట్టచెప్తారు.

గతంలో పలుపురి ఆత్మహత్య

క్రికెట్ బెట్టింగ్‌లకు బానిసలుగా మారి అనేకమంది ఆర్థికంగా చితికిపోతున్నారు పచ్చని కుటుంబాలను గుల్ల చేసుకుంటున్నారు. మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జిల్లాలో ఏడాది క్రితం జరిగిన కొన్ని సంఘటనలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఇప్పటికైనా యువత క్రికెట్ బెట్టింగ్‌ల వైపు వెళ్లకుండా, జీవితాలను నాశనం చేసుకోకుండా ఉండాలని పోలీసులు చెబుతున్నారు.

ఆరుగురు పేకాటరాయళ్ల అరెస్టు రూ.5700 నగదు స్వాధీనం

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండ చంద్రబాబునాయుడు కాలనీలోని జామాయిల్ తోటలో ముందస్తు సమాచారంతో ఎస్సై ఫిరోజ్ ఫాతిమా తమ ఆదివారం సిబ్బందితో పేకాట శిబిరాలపై దాడి చేసి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 5700 నగదును స్వాధీన పరుచుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

- సీఐ రాజేష్ కుమార్

విశాలాంధ్ర-కంభం : ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌లు జరుగుతున్న నేపథ్యంలో కంభం సర్కిల్ పరిధిలో ఎవరైనా ఐపీఎల్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కంభం సీఐ రాజేష్ కుమార్ ఆదివారం ఓ ప్రకటన ద్వారా హెచ్చరించారు. బెట్టింగ్‌లపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు. ఎక్కడైనా బెట్టింగ్ లు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

గుంటి గంగ దేవాలయ హుండీ ఆదాయం రూ.1,69,799

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకాశం జిల్లాలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన తాళ్లూరు మండలం తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో గల సోమవరపాడు రెవిన్యూ పరిధిలోని గుంటి గంగ తిరునాళ్ల శనివారం జరగగా హుండిని ఆదివారం లెక్కించారు. దేవాదాయ శాఖ ఈవో ఏబి భాస్కర్‌రెడ్డి, గుంటి గంగ దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ కటకం శెట్టి శ్రీనివాసరావుల సమక్షంలో తిరుణాల ఒక్క రోజు హుండి లెక్కించారు. 1,69,799 రూపాయల ఆదాయం లభించినట్లు ఈవో భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు యాడిక యల్లమందారెడ్డి, కోసనా గురు బ్రహ్మం, చిన్నయ్య, శ్రీను, కే వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, దేవాదాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కే శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

54 కేసుల మద్యం పట్టివేత

కారు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం

విశాలాంధ్ర-దర్శి : పొరుగు మద్యం, గంజాయి, నాటు సారా, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని దర్శి ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఆవులయ్య పేర్కొన్నారు. దర్శి సబ్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన స్థానిక ఇన్స్పెక్టర్ సుందర్ రామయ్యతో కలిసి మాట్లాడారు. జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు తాళ్లూరు మండలం గుంటి గంగమ్మ అమ్మవారి తిరునాళ్ల వద్ద మద్యం అమ్ముతున్న రామభద్రపురం గ్రామానికి చెందిన పులి కృష్ణారెడ్డి గంగిరెడ్డి సుబ్బారెడ్డి తూర్పు గంగవరం చెందిన గుజ్జుల బాలకృష్ణారెడ్డి దర్శి సబ్ పోలీసులు శాఖ చక్యంగా పట్టుకుని వారి వద్ద ఉన్న మద్యం సీసాలను (750 ఎంఎల్) మద్యాన్ని పంపిణీ చేసేందుకు ఉపయోగించిన హెూండా షైన్, పట్టుబడ్డ వాటిని ఒంగోలు ఏఈఎస్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో దాడులు చేసి నెల్లూరు ధనలక్ష్మిపురంకు చెందిన రాఘవేంద్రరావు శ్రావణ్ కుమార్‌లను అదుపులోకి తీసుకొని అతను నిల్వచేసిన 49 కేసుల మద్యాన్ని రెండు కేజీల గంజాయిని మొత్తం 648 మద్యం బాటిళ్లను రవాణాకు ఉపయోగించిన ఐ20 కారుని సీజ్ చేయడం జరిగిందని చెప్పారు. దాడుల్లో పాల్గొన్న చీమకుర్తి ఎం నగేష్ దర్శి సబ్ కానిస్టేబుల్స్ షేక్ హబీబ్ భాష ఎస్కే బాషా దస్తగిరి సుబ్బారావు డిటిఎఫ్ కానిస్టేబుల్ ఎస్ శ్రీనివాసరావు కె.వి రామిరెడ్డిలను సూపర్డెంట్ అభినందించారు.

23న ప్రముఖ కవి భీమనాథం హనుమారెడ్డి జయంతి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రముఖ కవి, సీనియర్ న్యాయవాది, ప్రకాశం జిల్లా రచయితల సంఘం పూర్వ అధ్యక్షులు భీమనాథం హనుమారెడ్డి 82వ జయంతి వేడుకలు ఈ నెల 23వ తేదీ ఉదయం 10 గంటలకు ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు తెలిపారు. హనుమారెడ్డి జయంతి వేడుకల సన్నాహక సభను రాజా పానగల్ రోడ్డులోని సంఘ కార్యాలయంలో నిర్వహించారు. భీమనాథం హనుమారెడ్డి స్మారక సాహిత్య పురస్కారం 2023ను ప్రముఖ అభ్యుదయ కవి, సాహితీ విమర్శకులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఎస్.వి. సత్యనారాయణకు ప్రదానం చేసేందుకు సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ అవార్డు కింద 10 వేల రూపాయల నగదు, ప్రత్యేక జ్ఞాపిక, శాలువతో సత్కరించుకున్నట్లు తెలిపారు. వీరితో పాటు ప్రకాశంజిల్లా రచయితల సంఘంలో ప్రముఖ కవులైన జానపద కళాపీఠం, అద్దంకి అధ్యక్షులు డాక్టర్ యు.దేవపాలన, కళ్యాణ భారతి, కందుకూరు అధ్యక్షులు వి.వి.శేషయ్య, సాహితీ సుధ, కనిగిరి అధ్యక్షులు కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ప్రముఖ నాటక రచయిత టీసీడి కృష్ణయ్య, బంగారు నంది అవార్డు గ్రహీత పిన్ని వెంకటేశ్వర్లు, శ్రీశ్రీ అవార్డ్ గ్రహీత అన్ను విజయకుమారి లకు భీమనాథం హనుమారెడ్డి స్మారక ఆత్మీయ సాహిత్య పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు. వీటితోపాటు సంఘ సభ్యులతో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. కార్యవర్గ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ యత్తపు కొండారెడ్డి, గాదేపల్లి దివాకర్ దత్తు, సయ్యద్ ఇస్మాయిల్, కే.ఎస్.వి. ప్రసాద్, పాలూరి శివప్రసాద్, వివి శేషయ్య, ఆవుల వెంకట రమణ, గంగిశెట్టి నరసింహారావు, అన్ను విజయకుమారి పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు జగనే మా నమ్మకం

జేసీఎస్ తన్నీరు సుబ్బారావు

విశాలాంధ్ర-సింగరాయకొండ : ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలుపై ప్రజల సంతృప్తిగా ఉన్నారని సింగరాయకొండ జెసిఎస్ కన్వీనర్ తన్నీరు సుబ్బారావు అన్నారు. ఆదివారం సింగరాయకొండ మండలం పాత సింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన జగనన్నే మా నమ్మకం జగనే మా భవిష్యత్తు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వై మేరకు అమలు జరుగుతున్నాయి అని క్షేత్ర స్థాయిలో ప్రజా అభిప్రాయం సేకరించి వారి సంతృప్తి గురించి ప్రభుత్వానికి తెలియజేయడం అందరి భాధ్యత అన్నారు. పాత సింగరాయకొండ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయం సేకరించి వారి నుండి ఐదు ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకున్నారు. ఇంటింటికీ జగనన్నే మా నమ్మకం అనే స్టిక్కర్ లను అంటించారు. ఈ కార్యక్రమంలో పాత శింగరయకొండ సచివాలయం కన్వీనర్ కొల్లూరి సాయి కోటి, వైసిపి నాయకులు కొట్టే జాలయ్య, గాలి బుజ్జి, మద్దసాని శ్రీహరి, బి.కోటేశ్వరరావు సీమట కోటేశ్వరరావు సిమట సుబ్బారావు సిహెచ్ నరసింహారావు, మిగిలి నరసింహారావు మద్దెల సురేష్ గృహ సారథులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కొరతపై మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : "ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్స్ స్కీం" యొక్క విశిష్ట లక్షణాలు, ప్రస్తుతం పని చేయుచున్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ కొరతను అధిగమించుటకు ప్రభుత్వ చర్యల గురించి ఇటీవల ముగిసిన పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు.దీనికి కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సహాయక మంత్రి రేణుక సింగ్ సరుత సమాధానమిస్తూ "ఏకలవ్య మోడల్ రెసిడెన్సి యల్ స్కూల్స్ స్కీం" క్రింద 50 శాతానికి పైగా షెడ్యూల్డ్ తెగల ప్రజలు మరియు 20,000 మంది గిరిజన ప్రజలు వున్న బ్లాకులలో మాత్రమే ఈ ఏకలవ్య పాఠశాలలు నెలకొల్ప బడతాయని, ఆ విధంగా దేశంలో 740 ఏర్పాటుచేయబడునని, ప్రస్తుతం ఆమోదించిన 690 కి గాను 401 పనిచేయుచున్నా యని, ప్రతి పాఠశాలలో 50 శాతానికి తగ్గకుండా విద్యార్థినులతో 6 నుండి 12 తరగతులకు మొత్తం 480 విద్యార్థులు ఉంటారని, ఒక్కో పాఠశాల రూ. 48 కోట్లతో రాష్ట్రాలు అందించే 15 ఎకరాల స్థలంలో నిర్మించబడునని, ఒక్కో విద్యార్థికి ఏడాదికి రూ.1.09 లక్షలు గ్రాంటు ఇవ్వబడునని, విద్యార్థులకు కావలసిన అన్ని రంగాలలో ఆధునిక సదుపాయాలు కల్పించడం "ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ స్కూల్స్ స్కీం" యొక్క విశిష్ట లక్షణాలు మరియు కార్యక్రమాలని తెలిపారు.తొలుత బోధన మరియు బోధనేతర సిబ్బంది నియమకాన్ని రాష్ట్రాలు చేపట్టుచున్నాయని రాష్ట్రాలకు సంబంధించిన 4,000 మంది సదరు పాఠశాలలో నియమింపబడ్డారని, తదుపరి ఏకరీతి మానవ వనరుల ప్రమాణాల కల్పనకు కేంద్రమే నియామకాన్ని చేపట్టి, 38,000 పోస్టులు మంజూరుచేసి కేంద్ర నేషనల్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా దశల వారీగా నియామక కార్యక్రమాన్ని చేపట్టిందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

డిగ్రీ మూల్యాంకనం చార్జీలు పెంచండి

విశాలాంధ్ర - చీరాల : ఎస్ఎస్ఎస్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పరీక్ష పత్రాల మూల్యాంకనం చార్జీలను పెంచాలని అధ్యాపకులు ప్రిన్సిపల్ జి.ఆదిలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.డిగ్రీ పరీక్షల ఫలితాలు వెల్లడించే ముందు పరీక్ష పత్రాలను పరిశీలించే అధ్యాపకుల చార్జీలు రూ.18 నుండి 30కి పెంచాలని అధ్యాపకులు డిమాండ్ చేస్తూ ప్రిన్సిపల్ జి ఆదిలక్ష్మికి వినతి పత్రాన్ని అందించి తగు న్యాయం చేయాలని కోరారు.ఈ విషయంపై అధ్యాపకులు ప్రస్తుతం పెరిగిన చార్జీలను దృష్టిలో ఉంచుకుని మా డిమాండ్ ను ఆమోదించాల్సిందిగా ప్రిన్సిపల్ కు తెలియజేసారు.

పశ్చిమ ప్రకాశంపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి

19,20,21 తేదీల్లో విస్తృత పర్యటన



విశాలాంధ్ర-మార్కాపురం : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పశ్చిమ ప్రకాశంలో పార్టీ అభివృద్ధిపైన ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా ఆయన మార్కాపురం డివిజన్‌లో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా చంద్రబాబు ఈ నెల 19వ తేది గిద్దలూరు, 20న మార్కాపురం, 21వ తేది ఎర్రగొండ పాలెం నియోజకవర్గాలలో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ మేరకు మాజీమంత్రి, ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చం నాయుడు పశ్చిమ ప్రకాశంలోని మూడు నియోజకవర్గాలకు చెందిన పార్టీ ఇన్‌చార్జ్‌లతో శనివారం మాట్లాడి చంద్రబాబు పర్యటనను ఖరారు చేసి నట్టు తెలిసింది. ఈ నెల 20న చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా అదే రోజు ఆయన మార్కాపురంలో పర్యటించ నుండడం విశేషం.

వైసీపీ ప్రభుత్వంలో దివ్యాంగులకు ముమ్మరంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : వైసీపీ ప్రభుత్వంలో దివ్యాంగులకు ముమ్మరంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని దివ్యాంగుల వైసీపీ నాయకుడు చల్లా రామయ్య తెలిపారు. బాపట్ల కలెక్టరేట్ రోడ్‌లో ఆదివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. చల్లా రామయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్‌రెడ్డి వికలాంగులకు పించన్లు, అమ్మఒడి, ఇళ్ళ స్థలాలు అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు వాలంటీర్ వ్యవస్థ ద్వారా అందజేస్తున్నారని తెలియజేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ ద్వారా ఫించన్లు అందక చాలా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ సిఎం జగన్ పైన విమర్శలు చేయటం తప్ప ప్రజల అభివృద్ధి సంక్షేమం గురించి ఎక్కడ మాట్లాడటం లేదని విమర్శించారు. అలాగే ప్రభుత్వ ఓట్లు చీలకుండా ఉండేం దుకు తెలుగుదేశం పార్టీ, బీజేపీ పార్టీలకు జనసేన పార్టీ స్థాపించి నట్లుందని ఎద్దేవా చేశారు.

ఒంగోలు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం.17/2021 ఇన్
ఓ.ఎస్.నెం.240/2018

శిలపరపు వెంకటరావు - పిటీషనర్/ వాది

వర్సెస్

1. రాయవరపు గురవయ్య(డైడ్)
2. రాయవరపు కొండలరావు
3. రాయవరపు (ధనియాల) శ్రీదేవి
4. రాయవరపు (గద్దే) సునీత - రెస్పాండెంట్లు

నోటీసు

ఆర్3. రాయవరపు (ధనియాల) శ్రీదేవి
తండ్రి: రాయవరపు గురవయ్య
భర్త: ధనియాల హరికృష్ణ
ఆర్4: రాయవరపు (గద్దే) సునీత
తండ్రి: రాయవరపు గురవయ్య
భర్త: గద్దే చంద్రశేఖర్, డోర్ నంబర్: 32-54-807(పాతది:5-4-11/బి) వెంకటేశ్వర నగర్, 1వలైను, కర్నూల్ రోడ్డు, ఒంగోలు, ఆంధ్రప్రదేశ్, పిన్: 523002

పిటీషనర్/వాది తనకు **రాయవరపు గురవయ్య అలియాస్ ఆర్.టి.సి గురవయ్య** నుండి రావాల్సిన బాకీకై పై దావాను వేయగా, దావా నిల్వలో సదరు గురవయ్య మరణించి నందున, సదరు గురవయ్య వారసులను చేర్చమని **పిటీషన్:17/21**ని దాఖలు చేసికోనగా, మీరు నోటీసులు ముట్టినందున, యీ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా **తేది. 21-04-2023**న ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గాని, అద్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెల్పుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారణ జరుగునని తెలుసుకొనగలరు.

శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో
పత్తిపాటి రామమూర్తి
పిటీషనర్ యొక్క అద్వకేటు
సెల్ : 9849335376

ఒంగోలు
02/04/2023

లోకేష్ పాదయాత్రకు జిల్లా టీడీపీ నేతల సంఘీభావం

విశాలాంధ్ర-ఒంగోలు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారి చేపట్టిన యువగళం పాదయాత్రలో ఆదివారం అనంతపురం జిల్లా గనమాల నియోజకవర్గంలో సంఘీభావంగా పాల్గొన్నారు. ఒంగోలు మాజీ శాసనసభ్యులు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు, టీడీపీ శాసనసభ్యులు, ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి ఇంచార్జిలు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

విశాలాంధ్ర-తాళ్లూరు : అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా సుదూర రాష్ట్రాలకు సంబంధించిన మద్యం అమ్ముతున్న వారిని అదుపులోకి తీసుకొని మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న సంఘటన ఆదివారం మండలం లోని తూర్పు గంగవరం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం తూర్పు గంగవరం, రామభద్రపురం పరిసర ప్రాంతాలలో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన మద్యాన్ని అక్రమంగా అమ్ముతున్నారని సమాచారం తెలుసుకుని ఒంగోలు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సుందరరామయ్య తన సిబ్బందితో ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా 16 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. దీనితో పాటు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు వారు తెలిపారు. అక్రమ మద్యానికి, గంజాయి అమ్మకాలకు తూర్పు గంగవరం పరిసర ప్రాంతం అడ్డగా మారడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

అంబేద్కర్, పూలే, జగ్జీవన్ రామ్ జయంతి జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కనిగిరి : ఒంగోలు సిపిఐ కార్యాలయంలో 13వ తేదీన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పూలే, జగజ్జీన్ రావ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందని డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని డిహెచ్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ వాదులు, మేధావులు ప్రజాస్వామ్యక వాదులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి కరవాది సుబ్బారావు, ప్రకాశం జిల్లా మాజీ కలెక్టర్ దాసరి శ్రీనివాసులు, ప్రధాన ఉపన్యాసకులు శ్రీపతి రాముడు హాజరై ప్రసంగించి నందున జిల్లా వ్యాప్తంగా ఉన్న మేధావులు ప్రజాస్వామ్యవాదులు ప్రతి ఒక్కరు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

ఘనంగా ఈస్టర్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలం లోని అన్ని ప్రార్థనా మందిరాలలో ఈస్టర్ వేడుకలు నిర్వహించారు. క్రైస్తవ సోదరులు, సోదరీమణులు భక్తి శ్రద్ధలతో తెల్లవారు జామున ప్రార్దన మందిరాలలో ప్రత్యేక ప్రార్దనలో పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన వేడుకల్లో త్రిపురాంతకం తెలుగు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవరెండ్ నాని జాన్ మాట్లాడుతూ మానవాళి కోసమే క్రీస్తు సిలువలో మృతి చెంది ఆదివారం తిరిగి లేచాడు అన్నారు. క్రీస్తు మరణానికి తిరిగి జీవించుటకు ఒక ప్రత్యేక ఉద్దేశం వుందని ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘస్తులు, సంఘ పెద్దలు, చిన్నారులు, అన్ని సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రెండు గేదెలు మృతి

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని పాదలకుంటపల్లి గ్రామానికి చెందిన శనగ పోలురాజుకు చెందిన రెండు గేదలు ఆదివారం మృతి చెందాయి. గ్రామంలోని పొలాల్లోకి మేత కోసం వెళ్లి గుళికలు చల్లిన గడ్డిని తినడం వల్ల గేదెలు మృతి చెందినట్లు యజమాని తెలిపారు. మృతి చెందిన గేదెల విలువ రూ .లక్ష 30 వేలు ఉంటుందన్నారు. సంబంధిత అధికారులు తమను ఆదుకోవాలని కోరారు.

మార్కెట్ అభివృద్ధికి 64 లక్షల మంజూరు

విశాలాంధ్ర - మార్టూరు : కూరగాయల మార్కెట్ అభివృద్ధికి రూ. 64 లక్షలు నిధులు మంజూరైనట్లు మార్కెటింగ్ కో-ఆపరేటివ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆయన తాడేపల్లి నుండి ఒంగోలు వెళుతూ మార్టూరులో విలేకరుల సమావేశం నిర్వహించారు. రైతుల పడుతున్న ఇబ్బందులను చూసి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు కోసం రూ. 22.22 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ఈ నెల 12వ తేదీలోపు టెండర్ దాఖలుకు ఆన్లైన్ దరఖాస్తు నోటీసులు జారీ చేయాలని అధికారులకు సూచిం చారు. మార్కెట్ దక్షిణం వైపున నూతన గోడౌన్ ప్రాంగణంలో గేటు నిర్మాణం ఇతర అభివృద్ధి పనులలతోపాటు 212 మంది హమాలీలకు లైసెన్సుల కొరకు రూ.42 లక్షలు నిధులు మంజూరైనట్లు బత్తుల తెలిపారు.

పాపాలను చంపుకొని పరిశుద్ధ హృదయంతో జీవించాలి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని ఇడమకల్లు ఎస్సీ పాలెంలో గిద్దలూరు నియోజకవర్గ వైసిపి నాయకులు మనోజ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కామూరి రమణారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పాలెంలోని చర్చిని సందర్శించిన ఆయన క్రైస్తవ సోదరులతో మాట్లాడారు. తర్వాత వారందరికీ ఈస్టర్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులు చర్చిలో మేరీమాత విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని రమణారెడ్డిని కోరగా సానుకూలంగా స్పందించిన ఆయన తప్పనిసరిగా మేరీమాత విగ్రహం ఏర్పాటుకు తను వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సీ పాలెం క్రైస్తవ సోదరులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక రైల్వే స్టేషన్ రోడ్‌లో గల ఆర్‌సిఎం చర్చి నందు శనివారం అర్ధరాత్రి ఆ చర్చి ఫాదర్ జాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సందేశమిస్తూ పెద్ద శుక్రవారం (గుడ్ ఫ్రైడే)రోజున ఏసుక్రీస్తు మరణించి తిరిగి మూడో రోజున లేచారన్నారు. ఈ రోజునే ఈస్టర్ పండుగగా క్రైస్తవ సోదరులు జరుపుకుంటారన్నారు. ఏసుక్రీస్తు పొరుగు వారిపై ప్రేమ, దయ, జాలి చూపించాలని బోధించారన్నారు. ప్రతి ఒక్కరిపై కరుణతో జీవిస్తూ ఇతరులకు సహాయ పడేలా జీవించడమే జీవితమన్నారు. ప్రతి క్రైస్తవుడు అన్యులకు సహాయపడే విధంగా జీవించాలన్నారు. ఈ ఈస్టర్ ప్రత్యేక ప్రార్థనలో కన్యాస్త్రీలు పీటర్ ఫిలో, అఖిల, నిరోషా మేరీ, ఉపదేషి జయన్న, మంజుల లు అద్భుతంగా పాటలు ఆలపించారు. సంఘ పెద్దలు, పలు ప్రాంతాల ఉపదేషులు, కతోలిక క్రైస్తవులు, విశ్వాసులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఘనంగా ఈస్టర్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండలంలోని సిద్దవరం కొండపై ఆదివారం పొదిలి సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘ కాపరి టి జాన్ విక్టర్ సహాయ సంకాపరి జి సురేష్ కుమార్‌ల ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ స్టాండింగ్ కమిటీ సభ్యులు మహిళలు యవనస్తులు సంఘస్తులు క్రీస్తు పునరుద్దానం సందర్భంగా ఉదయం 6:30 గంటలకు సూర్యోదయ ఆరాధన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సహాయ సంఘ కాపరి సురేష్ కుమార్ మాట్లాడుతూ బైబిల్ లేఖనం నెరవేరినట్టుగా సమస్త మానవ పాప పరిహార అర్ధమై యేసుప్రభు సిలువలో మరణించి తిరిగి మూడవ రోజున పునరుద్దానుడై లేచి నాడని ప్రభువు నందు విశ్వాసముంచి ఆయన ఆజ్ఞల ప్రకారం నడుచుకున్నట్లయితే ప్రభువు పునరుద్దాన శక్తిని పొందగలమని కోరారు ఉదయం ఆరు గంటలకి పొదిలి బాప్టిస్ట్ చర్చి నుంచి పాఠశాల వాహనాల్లో సంఘస్తులు అధిక సంఖ్యలో కొండపైకి చేరుకొని ఆరాధనలో పాల్గొన్నారు. లేచినాదురా సమాధి గెలిచినాడు రా ఏసు అంటూ ప్రత్యేక పాటలు పాడారు. ఈ ఆరాధన కార్యక్రమంలో సిటిబి చర్చి అధ్యక్షులు జి వసంత కుమార్ కార్యదర్శి పి రవీంద్ర ట్రెజరర్ జి శ్యామ్ కిరణ్ ఎగ్జిక్యూటివ్ స్టాండింగ్ కమిటీ ల సభ్యులుస్త్రీలు యవ్వనస్తులు ఆరాధనలో పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ముండ్లమూరు : పాప క్షమాపణలకు ప్రతీక ఏసు ప్రభువని పాస్టర్ గురు స్వామి అన్నారు. పులిపాడులోని అద్దంకి రంజిత్ ఓఫిర్ ప్రవక్త చర్చిలో ప్రార్థనలు జరిగాయి. మండలంలోని పులిపాడు, ముండ్లమూరు, ఉల్లగల్లు, వేంపాడు, మారెళ్ళ, ఉమామహేశ్వరరావు తమలూరు శంకరాపురం పూరిమెట్ల ఈదర, భీమవరం, పసుపుగల్లు, శంకరాపురం, పోలవరం ,సింగరపాలెం, తదితర గ్రామాలలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ పాపుల రక్షకుడు క్రీస్తు అని అన్నారు. వారి వారి కుటుంబాలలో పెద్దలు మృతి చెందిన ఎడల వారి సమాధులను శుభ్రం చేస్తారు. వారి ఆత్మలు క్రీస్తు సన్నిధిలో చేరాలని ప్రార్థనలు చేస్తారు. యేసు మృతి చెంది, మృత్యుంజయుడై మూడవరోజు క్రీస్తు పునరుద్దాన దినాన్ని ఈస్టర్ పండుగ అంటారు. క్రైస్తవులు వేకువ జాము నుండే స్తుతి గీతాలు ఆలపించి కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు. క్రీస్తు సర్వ లోక పాపాల నిమిత్తం సిలువలో బలి యాగమై శుభ శుక్రవారం రోజున సమాధి కాబడి మూడవ రోజైన ఆదివారం తిరిగి లేచాడన్నారు. యేసు చూపిన జాలీ, దయా, క్షమాగుణం, ఆచరణీయమన్నారు. క్రీస్తును నమ్మిన వారు 40 రోజు ఉపవాస ప్రార్థనలు చేసి ఆదివారం ఈస్టర్ పండుగను జరుపుకున్నారు. పాస్టర్ దేవా సొత్తు స్వామి నాయక్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కురిచేడు : సర్వ మానవాళి జీవార్థమై ప్రభువైన ఏసుక్రీస్తు 2023వ సంవత్సరము మరణము నుండి తిరిగి మూడవ దినము లేచాడని ఆంధ్ర ప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ దర్శి నియోజక వర్గ అధ్యక్షులు రెవరెండ్ ముక్తిపుడి కిరణ బాబు అన్నారు. స్థానిక రోహి ప్రార్థన మందిరములో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని ఈస్టర్ సందేశం అందించాడు. రెవరెండ్ ఎం కిరణ్‌బాబు మాట్లాడుతూ ఏసుప్రభు మరణము నుండి తిరిగి లేవడం వలన సర్వ మానవాళికి మరణము నుండి విముక్తి లభించింది అన్నారు. ఆదివారం తెల్లవారుజాము నుండి క్రైస్తవులందరూ ఆయా చర్చల్లో పాల్గొని లేసినాడు రా ప్రభువ గెలిచినాడు రా సమాధి అంటూ ఆపన చేస్తూ ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ జమీ మా దావీదు ఏలీషా ఏసోబు రమేష్ రాంబాబు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాలలోని ఈస్టర్ పర్వదిన వేడుకలు మండలంలో క్రైస్తవ సోదరులు ఆదివారం ఎంతో భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ క్రమంలో ఎం.కృపాకర్ తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చ్ సంఘ కాపరి ఏసుక్రీస్తు గుడ్ ఫ్రైడే రోజు తాను సిలువ మీద శ్రమలు భరించి సర్వ మానవాళి కోసం ఏసుక్రీస్తు వారు మరణించి లేఖనములలో తెలిపిన విధంగా తాను మరణించి తిరిగి పునరుద్ధానుడై తిరిగి లేస్తానని, చెప్పిన విధంగా ఆశ్చర్యకరమైన రీతిలోఆరోహణమై పరలోకానికి వెళ్లినట్లు పరిశుద్ధ బైబిల్ దైవ సందేశాన్ని అందించారు. అదేవిధంగా స్థానిక లూథరన్ చర్చ్, రోమన్ క్యాథలిక్ చర్చ్, లివింగ్ ఇవాంజెలికల్ ఫెలోషిప్, హెూరేబు ప్రార్థనా మందిరం, సీయోను మందిరాలలో, జీసస్ హీలింగ్ టెంపుల్ నందు ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరము జీసస్ హీలింగ్ టెంపుల్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ సింగా ఏసన్న, ట్రెజరర్ హెప్సిబా రాణి మరియు జీసస్ హీలింగ్ టెంపుల్ సంఘ పెద్దలు యవ్వనస్తులు క్రైస్తవ సహెూదర సహెూదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పలు గ్రామాల్లో ఈస్టర్ క్రీస్తు పునరుద్దాన ఆరాధనలో ఆదివారం క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కొనకనమిట్లలోని షారోన్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ కాలా రవికుమార్ ఎదురోళ్లపాడు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ జి కిషోర్ కుమార్ అంబాపురం కావనేంట్ చర్చిలో పాస్టర్ చింతకుంట్ల యోబు తువ్వపాడు బిలీవర్స్ చర్చిలో పాస్టర్ నాగ ప్రసాదు గొట్లగట్టు పెదారికట్ల ఆర్.సి.యం చర్చిలో చిన్నమనగుండం నాగరాజు కుంట తదితరగ్రామాల్లోని చర్చిలలో ఆ సంఘ పాస్టర్లు క్రీస్తు పునరుద్దాన సందేశాన్ని వినిపించారు. ప్రత్యేక పాటలు పాడారు. ఒకరికొకరు ఈస్టర్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల క్రైస్తవ సోదరులు ఆరాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావు జీవితం ఆదర్శనీయం

సీపీఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్ బాబు

విశాలాంధ్ర-దర్శి : చంద్ర రాజేశ్వరరావు జీవితం ఆదర్శ ప్రాయం ఆచరణీయమని సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్ బాబు కొనియాడారు. చంద్ర రాజేశ్వరావు 29వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం స్థానిక గుజ్జుల సరళ దేవి భవన్ సిపిఐ కార్యాలయంలో జరిగింది. ముందుగా రాజేశ్వర రావు చిత్రపటానికి చంద్ర శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ 1915లో మంగళాపురం చల్లపల్లి ధనిక భూస్వామ్య జమిందార్ కుటుంబంలో జన్మించి పేద బడుగు బలహీన వర్గాల కోసం జమీందారీ వ్యవస్థ పైన తిరుగుబాటు చేసిన ప్రజల పక్షపాతి సిఆర్ గారిని కొనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నిర్మాణంలో అగ్రస్థానంలో ఉండి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మూడుసార్లు బాధ్యతలు చేపట్టి సిపిఐ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు అన్నారు. తన వేల ఎకరాల భూమిని చుట్టుపక్కల గ్రామాల్లో పేదలకు పంచిపెట్టిన గొప్ప నిస్వార్ధ జీవి చంద్ర రాజేశ్వరరావు అన్నారు. తను చనిపోయే నాటికి ఉన్నటువంటి యావదాస్తిని పార్టీకి పుస్తకాలు పార్టీకి దుస్తులు ఆర్తులకు పంపిణీ కోసం వీలునామ రాసినటువంటి గొప్ప కమ్యూనిస్టు చంద్ర రాజేశ్వరరావు ఆయన యొక్క ఆశయాలను కొనసాగిస్తామని రమేష్ బాబు తెలిపారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఏఐటీయూసీ దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, సిపిఐ దర్శి మండల కార్యదర్శి కల్లూరి చిన్న అంజనేయులు, సిపిఐ సీనియర్ నాయకులు కల్లూరు పెద్ద ఆంజనేయులు, మున్సిపల్ వర్కర్స్ నాయకులు వెన్నపూస శ్రీనివాస్‌రెడ్డి, ఇత్తడి కోటయ్య, నిడదవోలు శివ, నిడదవోలు శివ, వెంకట్రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనతోనే బంగారు భవిష్యత్తు

సర్పంచి గుడ్డెపోగు రమేష్

విశాలాంధ్ర-పెద్దారవీడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలననాలోనే బంగారు భవిష్యత్తును వినియోగిస్తున్నామని మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, సుంకేసుల సర్పంచి గుడ్డెపోగు రమేష్ అన్నారు. జగనన్న నువ్వే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమంలో భాగంగా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో మండలంలోని సుంకేసుల గ్రామంలో సర్పంచి రమేష్, ఎస్సీ పాలెంలోని వైసీపీ నాయకులు జగనే మా భవిష్యత్తు స్టిక్కర్లను గడపగడపకు అతికించారు. వారు మాట్లాడుతూ పాదయాత్రలు ఇచ్చిన హామీలను అధికారం చేపట్టిన తర్వాత 95 శాతంమేర పథకాలను అమలు చేసిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. కుల మతాలకతీతంగా ముఖ్యంగా పార్టీ ఓటు వేయని వారికి కూడా అర్హులందరికీ పథకాలన్నీ అందించడంతోపాటు స్థానిక సమస్యలను సైతం పరిష్కరించేందుకు సీఎం సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను నియమించడం జరిగిందన్నారు.

చేపల చెరువులకు చేరుతున్న వ్యర్థాలు

వ్యర్థాలతో వెళుతున్న లారీ

డబ్బాలో కళేబరాల వ్యర్థాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు :

మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న చేపల చెరువులకు పెద్ద ఎత్తున వ్యర్థాలు తరులుతున్నాయి. దీంతో ఆయా గ్రామాల్లోని ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. చేపల చెరువులకు లారీలలో గేదెల, కోళ్ల వ్యర్థాలు ఇష్టానుసారంగా లారీల్లో తరలించి చేపల చెరువులకు, చేపలకు ఆహారంగా వేస్తున్నారు. దీంతో ఆ చేపలు తినడం వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. పోలీసులు రెవెన్యూ అధికారులు చేపల చెరువు వైపు కన్నెత్తి చూడకపోవడంతో చేపల చెరువుల నిర్వాహకులు యథేచ్ఛగా తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. మండలంలోని తమ్మలూరు, చింతలపూడి, ఉమామహేశ్వరపురం గ్రామాల పరిధిలో ఉన్న చేపల చెరువులకు నిత్యం వ్యర్థాలు చేరుతున్నాయి. అద్దంకి, ఒంగోలు, నెల్లూరు, చెన్నై, బెంగళూరు, మోదేపల్లి, నుండి వ్యర్థాలు లారీల్లో తరలిస్తున్నట్లు సమాచారం, వందల ఎకరాల్లో అనుమతులు లేకుండా చేపల చెరువులు సాగుచేస్తున్నారు. ఈ విషయం సంబంధిత శాఖ అధికారులకు తెలిసిన గుట్టు చప్పుడు కాకుండా మామూలు మత్తులో మునిగి తేలుతు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఎవరైనా గ్రామస్తులు వ్యర్థాలతో దుర్వాసన వస్తుందని ప్రశ్నిస్తే మీకు దిక్కున్నచోట చెప్పుకోండి అని బెదిరిస్తున్నారు. పలు పర్యాయాలు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.

మహనీయులను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

విశాలాంధ్ర-ఒంగోలు : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్‌ల జయంతులను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో అదుతమైనటు వంటి కార్యక్రమాలు జరిగాయి. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చలచిత్రాన్ని ప్రదర్శించారు. నగరంలోని పలువురు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఈ చిత్రాన్ని వీక్షించారు. అనంతరం జరిగిన సభకు సభాధ్యక్షులుగా జిల్లా రంగభూమి కళాకారుల సంఘం ఒంగోలు ప్రధాన కార్యదర్శి అంగలకుర్తి ప్రసాద్ అధ్యక్షులుగా వ్యవహరించగా ముఖ్య అతిథులుగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ మహనీయుల జన్మదినాలు ఒకే నెలలో రావడం, ఈరోజు కార్యక్రమాలు చేయటం అభినందించదగ్గ విషయమని తెలిపారు. వారి ఆశయ సాధనం కోసం అందరం పాటు పడదామని కూడా తెలియజేశారు. ఆత్మీయ అతిథి నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ జ్యోతిరావు పూలే దంపతులు దళిత స్త్రీలకు విద్యను నేర్పించడం కోసం ఎన్నో అవమానాలు భరించారని ఉద్యమాలు చేశారని, అలాగే అద్భుతమైనటువంటి రాజ్యాంగాన్ని మనకు అందించినది బిఆర్ అంబేద్కర్ అని దళితుల సమస్యలను పార్లమెంట్లో ప్రస్తావించి వారికి సరియైన అవకాశాలు కల్పించడంలో బాబు జగజ్జీవన్ రావ్ ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. ప్రముఖ రచయిత, పడమటి గాలి ఫేం పాటిబండ్ల ఆనందరావు మాట్లాడుతూ ఈ ముగ్గురు మహనీయులు పాత్ర స్మరనియులు అని తెలిపారు. ఇంకా ఈ సభలో నగరంలోని ప్రముఖ వైద్యులు చిడితోటి జీవన్ జాలాది మణిబాబు చాపల వంశీకృష్ణ సినీ నటుడుజ్వాలా కోటి వై.యస్.అర్.సి.పి.బీ.సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోలి తిరుపతిరావు సీనియర్ రంగస్థల నటులు కనమాల రాఘవులు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని గేరా అజయ్ బాబు వేలూరు శ్రీనివాసరావులు కార్య నిర్వాహకులుగా వ్యవహరించారు.

ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని సరోజినీదేవి కాలనీ నందు తాపి కార్మికుడు అయ్యప్పకు ప్రమాదవశాత్తు కాలువిరగడంతో తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్న విషయం గమనించిన ఫ్రెండ్స్ అర్గనైజేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అంద జేశారు. సంస్థ గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడారు.

అగ్ని ప్రమాదాలు జరగకుండ జాగ్రత్తగా వహించాలి

విశాలాంధ్ర - కర్లపాలెం : వేసవిలో అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండా లని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్లపాలెం చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు చెప్పారు. శనివారం దుండివారిపాలెం అక్కి రాజు దిబ్బకాలనీలో ప్రమాదవశాత్తు గృహం కాలిపోయిన అద్దూరి రమణమ్మకి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరుపున వంటపాత్రల కిట్ అందజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బిఎస్ నారాయణ బట్టు గారి ఆదేశాల మేరకు నిర్వ్వాహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు ఓబధ్య తదితరులు ఉన్నారు.

నేడు శంకరన్ స్మారకోపన్యాసం

విశాలాంధ్ర - బాపట్ల : నిరుపేదల కలెక్టర్‌గా ఖ్యాతినొందిన ఎస్.ఆర్ శంకరన్ స్మారకోపన్యాసం సోమవారం సాయంత్రం 4 గంటలకు ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్య ంలో టౌన్ హాల్లో జరుగుతుందని ఫోరం కార్యదర్శి పీసీ సాయి బాబు తెలిపారు. ప్రఖ్యాత మానవ హక్కుల నాయకులు ఆచార్య జి హరగోపాల్, ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్ డి.చక్రపాణి పాల్గొంటారని తెలిపారు. శంకరన్ సివిల్ సర్వీస్ వ్యవస్థను మానవీయం చేసి ప్రభుత్వ పాలనా వ్యవస్థను ప్రజల వద్దకు పరుగులు పెట్టించారన్నారు.

భూ పోరాటయోధుడు చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : భూ పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య అన్నారు. ఆదివారం యర్రగొండ పాలెంలోని సీపీఐ కార్యాలయంలో చంద్ర రాజేశ్వరరావు 29వ వర్ధంతి సభ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ తొలితరం కమ్యూనిస్టు భూ పోరాట యోధులు, సుదీర్ఘకాలం సీపీఐ జాతీయ కార్యదర్శిగా ప్రజా ఉద్యమాలను నడిపించి తన ఆస్తులను పేదలకు పంచిన అరుదైన మహెూన్నతులు, ఆర్డర్ ఆఫ్ లెనిన్ అవార్డు గ్రహీత అమరజీవి చంద్ర రాజేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాద్రిపాలెం సర్పంచ్ శ్రీశైలపతినాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాష్ట్రవ్యాప్తంగా జగనన్న ప్రారంభించిన జగనన్న మా నమ్మకం నువ్వే అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇది గ్రామ గ్రామాన ఇంటికి ఇంటికి తీసుకురావాల్సిన బాధ్యత గృహ సారథులపై ఉందని వెలిగండ్ల మండల సచివాలయుల కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం అన్నారు. ఆదివారం మండలంలోని వెలిగండ్లలో ఆయన మాట్లాడుతూ వైఎస్‌ఆర్ పార్టీ అధినేత మనందరి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజల క్షేమమే దయంగా రాష్ట్రాన్ని సుభిక్షంగా పరిపాలిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి మన అందరూ నాయకుడు జగనన్నని అన్నారు. అంతేకాక 2024 ఎన్నికల్లో కూడా జగనన్న ముఖ్యమంత్రిగా బుర్రన్న ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన సూచించారు. గృహ సారధులు వాలంటరీలు సచివాలయ కన్వీనర్లు నాయకులు కలిసికట్టుగా పనిచేసే మరోసారి అధికారాన్ని ప్రవేశం చేసుకోవాలని ఆకాంక్షించారు.

సుగాలి సమస్యలను అడిగి తెలుసుకున్న బెల్లంకొండ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని కృష్ణం శెట్టిపల్లి పంచాయతీ పరిధిలోని సుగాలి, చెంచు కాలనీలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు ఆదివారం పర్యటించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుని జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలు తీరుస్తానని వారికి హామీ ఇచ్చారు. మండలంలోని ప్రతాప్‌రెడ్డి కాలనీ, మేధార్ కాలనీ, ఎరుకుల కాలనీ,పెద్ద చెరువు,చెంచు కాలనీ, సుగాలి తండా కాలనీ లో పర్యటించి ఇక్కడ నివాసిస్తున్న కటిక పేద కుటుంబాల సమస్యలను తెలుసుకున్నారు. భవిష్యత్తులో తాను ఎమ్మెల్యే అయితే ఇక్కడి ప్రజల సమస్యలు తీరుస్తానన్నారు. చెంచు కాలనీలో తీవ్ర ఆక్సిడెంట్‌కి గురైనా బీరవాసి సుగాలి కుటుంబంకి ఆర్థిక సాయం చేశారు. తాను వచ్చే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అయితే సుగాలి, ఏరుకల, చెంచు, బోయయానాధులు తదితర పేద కులాల అభ్యున్నతికి శాశ్విత ఉపాధి కేంద్రం గిద్దలూరు ప్రాంతంలో లో ఏర్పాటు చేస్తానన్నారు.

ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - రేపల్లె : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ విజయ చంద్ర సూచించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో యువత రోడ్డు ప్రమాదాలకు గురికావడం బాధాకరం అన్నారు. ప్రమాదాల భారిన పడకుండా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చొరవ తీసుకోవాలని సూచించారు. యుక్త వయస్సులో ఉన్న తమ పిల్లలు ఎక్కడకు వెళ్లింది, ఎం చేస్తుంది గమనించాలన్నారు. ఇంటర్మీ డియట్, పరీక్షలు ముగిసిన నేపథ్యంలో పిల్లలు వాహనాలను అతి వేగంగా నడపకూడదని తల్లి తండ్రులు తగు సలహాలు ఇవ్వాలన్నారు. ఒక్క క్షణంలో జరిగే పొరపాటు జీవితాల్లో పెను విషాదం కలిగిస్తాయని తెలిపారు.